www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 31 జులై 2024
5
వైఎస్ఆర్

రేపటి నుంచి యోగా బ్యాచ్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్ : పటేల్ రోడ్డులోని ఉన్న మిత్ర యోగా సెంటర్లో 30 రోజుల పాటు నిర్వహించబడే యోగా శిక్షణ కొత్త బ్యాచ్ ను ఆగస్టు 1 నుంచి ప్రారంభిస్తున్నట్లు ప్రముఖ యోగా నిపుణులు డాక్టర్ కె. కల్పన, డాక్టర్ ఆర్. రంగనాథరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణలో రోగనిరోధక శక్తిని పెంచు కోవడానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి, అధిక బిపి, డయాబెటిస్, ఒబెసిటీ వంటి దీర్ఘకాలిక సమస్యల నివారణకు, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవడానికి అవసరమైన యోగాసనాలు, ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, షట్ క్రియలు, ధ్యానం వంటి యోగ ప్రక్రియలను శాస్త్రీయంగా సాధన చేయిస్తామని తెలిపారు. శిక్షణ ఉదయం 5.45 గంటల నుంచి 7.00 గంటల వరకు మొదటి బ్యాచ్, 8.30 గంటల నుంచి 10 గంటల వరకు మహిళలకు రెండో బ్యాచ్, సాయంత్రం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు మూడవ బ్యాచ్ ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 9848861206, 7013238986లలో సంప్రదించాలన్నారు.

నామినేటెడ్.. చోటెవరికి?

- దాడులకు గురైన కార్యకర్తలకా...ఇన్‌ఛార్జీల సిఫారసులకా..!
- చంద్రబాబు హామీ అమలుకు నోచుకునేనా?
- టిడిపి కార్యకర్తల్లో అయోమయం

జిల్లాలో నామినేటెడ్ పోస్టుల కోలాహలం నెలకొంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలకు నామినేటెడ్ పోస్టుల పంపిణీకి ఫార్ములాను రూపొందించారు. కూటమి పార్టీలకు పోగా మిగిలిన పోస్టుల భర్తీ ప్రక్రియలో వైసిపి శ్రేణుల దాడులకు తీవ్రంగా గాయపడిన సంఘటనల్లో ప్రాణాలతో మిగిలిన కేడర్‌ను గుర్తించి నామినేటెడ్ పదవులు ఇవ్వనున్నారా, నియోజకవర్గ ఇన్‌ఛార్జీల సిఫారసు లెటర్ల ఆధారంగా ఇస్తుందా అనే చర్చ నడుస్తోంది. ఇన్‌ఛార్జిల లెటర్లు ఆధారంగా నామినేటెడ్ పోస్టులు ఇస్తే పార్టీ కోసం ప్రాణాలొడ్డిన కార్యకర్తలకు అన్యాయం చేసినట్లు అవుతుందనే వాదన బలంగా వినిపిస్తోంది. నియోజకవర్గ, పార్లమెంట్ ఇన్‌ఛార్జిలు ఒకటి, రెండు అధిపత్య కుల, సామాజిక తరగతులకు చెందిన కార్యకర్తలను మాత్రమే సిఫారసు లెటర్లు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని వాదన వినిపిస్తోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

2019 సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం వైసిపి అరాచకం సాగించిన సంగతి తెలిసిందే. ఎన్నికల ఫలితాలు అనుకూలంగా రావడంతో వైసిపి కేడర్ సాగించిన భౌతిక, ఆర్థిక, దాడుల్లో సుమారు 82 మంది టిడిపి కార్యకర్తలు తీవ్రంగా నష్ట పోయినట్లు సమాచారం. ఇటువంటి వారిలో ఒంటి మిట్ట మండలం నడింపల్లికి చెందిన [illegible] మౌలాలి మొదటి వరుసలో ఉన్నారనడంలో సందేహం లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు పూర్తిగా వెలువడక ముందే రాష్ట్రంలోనే మొదటగా ఈయన ఇంటి ముంగిట పటాసులు పేల్చడాన్ని ప్రస్తావించిన పాపానికి కర్రలు, రాళ్లతో తీవ్రంగా గాయ పరిచిన ఘటనలో అపస్మారక స్థితిలో పోయిన సంగతి తెలిసిందే. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా టిడిపి కార్యకర్తలపై పెద్దఎత్తున దాడులు చోటు చేసు కోవడం గమనార్హం. చంద్రబాబు 2019 డిసెంబర్లో కడపలో వైసిపి బాధితులందరినీ సమీకరించి వారిలో ధైర్యాన్ని నూరిపోసిన సంఘటనలో దాడుల్లో గాయపడిన, నష్ట పోయిన బాధితులందరికీ ఆర్థిక, న్యాయ, నామినేషన్ పదవుల కేటా యింపుల్లో ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారంలో వచ్చిన వెంటనే చంద్రబాబు వైసిపి బాధితుల సంరక్షకు ఉద్దేశించి కమిటీ వేసి గ్రీవెన్స్ పరిష్కారానికి శ్రీకారం చుట్టడం వరకు బాగానే ఉంది. కేసుల కొట్టివేతకు గల అవకాశాల పరిశీలన, ఆర్థిక సహకారం, నామినేటెడ్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యతపై ఇచ్చిన హామీని అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. జగన్ సొంత జిల్లాలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు ఆయనను ధిక్కరించి, నిరసనలు, ధర్నాలకు దిగిన బడుగు, బలహీనవర్గాలకు చెందిన కార్యకర్తలకు కేటగిరీలకు అతీతమైన పదవులు కట్టబెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వైసిపి దాడుల బారిన పడిన సీనియర్ కార్యకర్తలకు సత్వరమే న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కూటమి పార్టీలకు నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగస్వామ్యం ఇవ్వడంతో టిడిపి గణనీయంగా నష్టపోయింది. టిడిపి ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో 30 శాతం జనసేన, 10 శాతం బిజెపి కార్యకర్తలకు, బిజెపి ఎమ్మెల్యే ఉన్న స్థానాల్లో టిడిపికి 50 శాతం, బిజెపి, జన సేనలకు 50 శాతం నామినేటెడ్ పోస్టులు కేటాయిస్తే అప్పట్లో వైసిపి బారిన పడిన తమ పరిస్థితి ఏమిటనే చర్చ నడుస్తోంది. అప్పట్లో జనసేన, బిజెపి కార్యకర్తలు ఎలాంటి కష్టనష్టాలు ఎదుర్కోలేదనే విషయాన్ని ప్రస్తావిస్తుండడం గమనార్హం. రాష్ట్రంలో జనసేన, బిజెపి ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో టిడిపి కార్య కర్తలు తీవ్రంగా నష్టపోనున్నట్లు తెలుస్తోంది. సిఎం చంద్రబాబు నామినేటెడ్ పోస్టుల భర్తీలో స్వతంత్ర ఏజెన్సీ, వేగుల ద్వారా పారదర్శకమైన సమాచారం సేకరించిన అనంతరం అర్హులైన టిడిపి కార్యకర్తలకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనే వాదన వినిపిస్తోంది.

మొక్కలు నాటి భావితరాలకు ఆదర్శంగా నిలవాలి

సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదరి

ప్రజాశక్తి-కడప అర్బన్

మొక్కలు పెంపకమే భవిష్యత్ తరాలకు అందించే గొప్ప బహుమతిఅని, పర్యావరణాన్ని కాపాడుకుని భావితరాలకు మేలు చేయటమే గాక వారికి ఆదర్శంగా నిలవాలని భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదరి పిలుపునిచ్చారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, క్షేత్ర కార్యాలయం, కడప ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేంద్ర చౌదరి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థినుల చేత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీమ్ బాష మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని అందించటం మనందరి బాధ్యతగా గుర్తించాలని పేర్కొన్నారు. పర్యావరణం – ప్రగతిని సమన్వయం చేసుకుని ముందుకు సాగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమౌతుందని, ఈ దిశగా విద్యార్థులంతా అమ్మ పేరిట ఒక మొక్క స్ఫూర్తిని వ్యాప్తి చేయడంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. దేశంలో అటవీ ప్రాంత విస్తీర్ణం పెంచటంతో పాటు, పర్యావరణ పరిరక్షణ కూడా అత్యంత ఆవశ్యకమన్న ప్రధానమంత్రి మాటలు అక్షర సత్యాలని కార్యక్రమంలో వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా, ఆ చాయా చిత్రాన్ని తీసుకుని హ్యాష్ ట్యాగ్‌లను వినియోగించి సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కడప క్షేత్ర ప్రచార అధికారి పురావస్తు నాగసాయి సూరి, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కార్యాలయ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదరి

పాక్షిక ఉపసంహరణపై నిషేధాన్ని ఎత్తివేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్

సిపిఎస్ ఉద్యోగులు తమ కాంట్రిబ్యూషన్ నుంచి అవసరాల కోసం పొందే ఉపసంహరణపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. సోమవారం జిల్లా ఉప ఖజానా శాఖాధికారి ఎస్. వెంకటేశ్వర్లునుకలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులు తమ వేతనం నుండి కాంట్రిబ్యూషన్‌గా చెల్లించిన సొమ్ములో 25 శాతం వ్యక్తిగత, అనారోగ్య అవసరాల కోసం ఉపయోగించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఆ సొమ్ములు పొందడానికి ప్రస్తుతం ఖజానా శాఖ నిషేధం విధించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చాలామంది సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థిక అవసరాల కోసం రుణాల ద్వారా తీసుకోవాలనుకున్న సొమ్మును విడుదల చేయకుండా నిషేధించడం మంచిది కాదని పేర్కొన్నారు. వెంటనే పాక్షిక ఉపసంహరణపై ఉన్న నిషేధాన్ని ఎత్తి వేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాల నుంచి చెల్లింపులు జరిగిన కాంట్రిబ్యూషన్ ఇవ్వడానికి కూడా ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారో తెలియడం లేదని తెలిపారు. వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు. జిల్లా ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ షయాన్ని రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి నిషేధాన్ని ఎత్తివేసి సిపిఎస్ ఉద్యోగులకు పాక్షిక ఉపసంహరణ జరిగే లాగున చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఎఆర్ సిబ్బంది సంక్షేమానికి చర్యలు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎఆర్ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన చర్యలు చేపట్టాలని ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు ఎఆర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఆర్ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గార్డు విధులు, ఎస్కార్ట్ విధులు, వ్యక్తిగత భద్రతా అధికారుల(పి.ఎస్.ఓ) నిర్వహించే సిబ్బంది వివరాలు ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావును అడిగి తెలుసుకున్నారు.సమావేశంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్‌పి జి.వెంకట రాముడు, ఎఆర్ డిఎస్‌పి మురళీధర్, ఆర్ఐలు ఆనంద్, వీరేష్, టైటస్, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : పారిశుధ్య పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని మున్సి పల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ కె.రాకేష్ చంద్రం ఆదేశించారు. మంగళ వారం మార్నింగ్ విసిట్‌లో భాగంగా శంకరాపురం, ఎన్‌జిఒ కాలనీ, మృత్యుం జయకుంట, కోటిరెడ్డి సర్కిల్ ప్రాంతాలను సంబంధిత శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా శంకరాపురంలో పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికలను పరిశీలించారు. వారికి కేటాయించిన ప్రాంతాల్లో శుభ్రంగా చేసుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎప్పటికప్పుడూ మురుగు కాల్వలను శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎన్‌జిఒ కాలనీలో పెద్ద కాలువలను మలేరియా విభాగంతో వర్కు ద్వారా సిల్టింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం మృత్యుంజయకుంట వద్ద పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ సమస్యలు ఉండే తన దృష్టికి తీసుకురాబవాలని పేర్కొన్నారు. ఇచ్చి నటువంటి యూనిఫామ్, పనిముట్లను గ్లౌస్ తప్పనిసరిగా ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటింటి చెత్త స్వీకరణ 100 శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని సానిడేషన్ విభాగా అధికారులకు సూచించారు. ఇంటింటి చెత్త స్వీకరణలో తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా స్వీకరించేలా చర్యలు చేసుకోవాలని సూచించారు.

రేపు సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి -గోపవరం

మండల పరిధిలోని ఆరు గ్రామ సచివాలయాల్లో పింఛనుదారులకు జులైకు సంబంధించి 2663 మందికి ఆగష్టు 1 ఉదయం 6.00 గంటల నుండి గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు పంపిణీ చేయనున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్. రాధాకృష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని పింఛనుదారులు అందరు 6.00 గంటల నుండి ఇంటి దగ్గర అందుబాటు ఉండి పింఛను తీసుకోవాలని కోరారు.

విద్యుత్ చౌర్యంపై దాడులు

ప్రజాశక్తి - కడప

కడప విజిలెన్స్ విభాగపు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమేష్ ఆధ్వర్యంలో జిల్లాలో కడప, సిద్ధవటం మండలాల్లోని పలు ప్రాంతాలలో విద్యుత్ చౌర్యంపై దాడులు నిర్వహించి అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న 40 మందిపై కేసులు నమోదు చేశారు. రూ.2 లక్షల మేర అపరాధ రుసుంవిధించారు. విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని, పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా రమేష్ హెచ్చరించారు. ఒకే వ్యక్తి రెండుసార్లు విద్యుత్ చౌర్యానికి పాల్పడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. విద్యుత్తుని సక్రమమైన పద్ధతిలో సంస్థ ద్వారా కొత్త విద్యుత్ సర్వీసు పొంది మీటర్ ద్వారానే వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధులత, అసిస్టెంట్ ఇంజనీర్లు రామాంజనేయరెడ్డి, మస్తాన్, రవి, నాగరాజు పాల్గొన్నారు.

దాడులు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరం
- జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్

ప్రజాశక్తి - కడప

మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. మంగళవారం ఫాతిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను జడ్జి సందర్శించి అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సు, ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. హాస్పిటల్‌లో ఉన్న వివిధ వార్డులను పరిశీలించారు. అనంతరం వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం, నల్సా (మాదకద్రవ్యాల దుర్వినియోగం, డ్రగ్ మెనాస్ నిర్మూలన బాధితులకు న్యాయ సేవలు) పథకం, 2015, ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరం, హెల్మెట్ దారన, పిసి అండ్ పి ఎన్‌డిటి ఆక్ట్ మొదలు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. వ్యక్తుల అక్రమ రవాణా చట్టరీత్యా నేరం అవుతుందని చెప్పారు. ఎక్కువగా పిల్లలు, మహిళలు అక్రమ రవాణాకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఆర్టికల్ 21, ఆర్టికల్ 23 (1) భారత రాజ్యాంగం ప్రకారం అనైతిక ట్రాఫిక్ చట్టం 1956 ప్రకారం వ్యక్తులను అక్రమ రవాణా చేయడం నిషేధించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ శ్రీలక్ష్మి, దిశా సిఐ మధు మల్లేశ్వర్ రెడ్డి, ఫాతిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ శైల రేఖ, డైరెక్టర్ డాక్టర్ యు. జయరామిరెడ్డి, మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ ఎల్.సి ఓబులేసు, ప్రొఫెసర్లు, ఫాతిమా ఇన్స్టిట్యూషన్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులు, పారా లీగల్ వాలంటరీలు జె. ఎల్. శ్రీనివాసరావు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

అధిక పన్నుల భారానికి వైసిపి ప్రభుత్వమే కారణం

ప్రజాశక్తి - కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ జిలాన్

అధిక పన్నుల భారానికి వైసిపి ప్రభుత్వమే కారణమని డాక్టర్ జిలాన్ అన్నారు. మంగళవారం టిడిపి నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి కార్పొరేటర్లు పన్నుల విషయంపై పెట్టిన ప్రెస్ మీట్ గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అద్దె ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేసి విలువ ఆధార పన్ను విధానాన్ని తీసుకురావడం ఈ అధిక పన్నుల భారానికి కారణం కాదా అని ప్రశ్నించారు. జీవో ఎంఎస్ నంబర్ 198, 39 తీసుకువచ్చి కడప మాష్టర్ ప్లాన్ విడుదల చేసి తీరా ఇపుడు అధికారులపై నెట్టడం సముచితం కాదని తెలిపారు. చెత్తమీద పన్ను, ఖాళీ జాగాలపై పన్ను, పెనాల్టి విధానాన్ని ప్రజలపై రుద్దిన వైసిపికి మాట్లాడే నైతిక హక్కు లేదని తెలిపారు. టిడిపి ప్రభుత్వం ప్రజలకు ఇబ్బంది కలిగించే నల్ల చట్టాలను రద్దు చేస్తుందని, ఇది వరకే చెత్త పన్ను , లాండ్ టైట్లింగ్ చట్టాలను రద్దు చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బి.చంద్రశేఖర్, డి.యస్.వల్లి, బోనమ్ సిలాస్, మహబూబ్ బాషా, ప్రతాప్, యం.సలీం, గంగరాజు, చిన్నబాబు, బండి జయశేఖర్, నంద్యాల వేణుగోపాల్, శీను , మొహిద్దీన్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-కలసపాడు

స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఎస్‌బిఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని, కడప పుష్పగిరి నేత్ర వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ అంజలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఒ కోటేశ్వరరావు, పుష్పగిరి ఉచిత నేత్ర వైద్య క్యాంపు కో–ఆర్డినేటర్ అమర్‌నాథరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర పరీక్షల శిబిరంలో 100 నుండి 150 వరకు కంటి పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. వీరిలో ముఖ్యంగా కంటి శుక్లాలు లేని వారికి చుక్కల మందులు, చూపు తక్కువగా ఉన్న వారికి కళ్లద్దాలను, ఆపరేషన్ అవసరమైన వారికి పుష్పగిరి ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని చెప్పారు. అలాగే రాను పోను అయ్యే రవాణా ఖర్చులు, ఉచిత వసతి భోజనాలను ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కోటేశ్వరరావు, ఎఒ వరదరాజులు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పుష్పగిరి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వరిలో కాలిబాటలు తప్పనిసరి

ప్రజాశక్తి-కలసపాడు

వరిలో కాలిబాటలు తప్పనిసరి అని మండల వ్యవసాయాధికారి జాకీర్‌షరీఫ్ పేర్కొన్నారు. మంగళవారం తంబళ్లపల్లెలో గ్రామంలోని సోముల ఆదిరెడ్డి పొలాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా పలు సూచనలు, సలహాలిచ్చారు. ప్రస్తుతం రైతులు వరినార్లు పోసుకుని బోర్ల కింద వరినాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వరిలో ఇరువైపులా కాలిబాటలు వేసుకోవాలన్నారు. తద్వారా పంటకు గాలి, వెలుతురు, అనుకున్న మోతాదులో వస్తూ కిరణజన్య సంయోగక్రియ బాగా జరిగి, అధిక దిగుబడినిస్తుందని తెలిపారు. పొలాల్లో ఎరువులు చల్లేందుకు, మందులు కొట్టేందుకు, విస్తారంగా ఉండాలని వారు తెలిపారు. కార్యక్రమంలో విఎఎ మునికుమారి, సిబ్బంది, రామకోటి, లక్ష్మి, నగేష్ పాల్గొన్నారు.

వరినాట్లు వేస్తున్న వ్యవసాయ కూలీలు

రాయలసీమ సిన్నోడు 'పులికంటి'

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో మంగళవారం డాక్టర్ పులికంటి కృష్ణారెడ్డి 94వ జయంతిని సి.కె.సంపత్ కుమార్ పఠన మందిరంలో నిర్వహించారు. ముందుగా ఉద్యోగులు, పాఠకులు కలసి డాక్టర్ పులికంటి కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతీయ అస్తిత్వం దిశగా రచనలు చేసి, రాయలసీమ సిన్నోడుగా చెప్పుకున్న కవి, కథకుడు డాక్టర్ పులికంటి కృష్ణారెడ్డి అని పేర్కొన్నారు. కవిగా, కథకుడుగా, రంగస్థల నటుడుగా, బుర్రకథ కళాకారుడుగా పులికంటి సుప్రసిద్ధులన్నారు. మధురాంతకం రాజారాం ప్రేరణతో పులికంటి 'గూటికోసం గువ్వలు' అనే కథతో కథారచనకు శ్రీకారం చుట్టారన్నారు. దాదాపు 200 కథలు రచించారన్నారు. మరో సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ రాయలసీమ మాండలికాన్ని కథల్లో చొప్పించిన కథకుల్లో పులికంటి ఒకరన్నారు. కులమతాలకు అతీతంగా పులికంటి జీవించారని, అందువల్లనే ఆయన అందరి మన్ననలందుకున్నారన్నారు. పులికంటి రాయలసీమ జానపద శైలిలో 'అమ్మిపదాలు' అనే పేరుతో 43 పాటలు రాశా రన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసి స్టెంట్ ఆర్.వెంకటరమణ, సిబ్బంది బి.రాణి, శ్రీనివాసులు, పాఠకులు రచయిత కొత్తపల్లె రామాంజనేయులు, బాలయ్య, చంద్రశేఖర్, నాగేంద్ర పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

ప్రజాశక్తి-కలసపాడు : మండలంలోని అన్ని గ్రామాలలో తెల్ల పశువులకు (ఆవులు ఎద్దులు లేగ దూడలు) లంపి స్కిన్ జబ్బులు రాకుండా టీకాలు వేయించాలని పశువైద్యాధికారి ఏ. వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన ముసలి రెడ్డి పల్లె గ్రామంలో తెల్ల పశువులకు బొబ్బలు రాకుండా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళ, బుధవారాల్లో రెండు రోజులు సుమారు 250 తెల్ల పశువులకు స్కిన్ జబ్బులు రాకుండా టీకాలు వేయాలని తెలిపారు. ఈ లంపి స్కిన్ జబ్బుల వల్ల తెల్ల పశువు చర్మంపై దద్దులు ఏర్పడి కాళ్లు, మెడ భాగంలో గంగడోలు ప్రాంతంలో నీరు చేరి, పశువు చనిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదం నుండి కాపాడేందుకు అనిమల్ అంబాసిడర్, గోపాల మిత్రులు అందుబాటులో ఉంటారని, తక్షణమే పశువులకు టీకాలు వేయించుకోవాలని ఆయన తెలిపారు.

వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

నేరాల నియంత్రణలో పోలీసు అధికారుల పాత్ర కీలకం
- వీడియో కాన్ఫరెన్స్‌లో హోం మంత్రి అనిత

ప్రజాశక్తి - కడప అర్బన్

నేరాల నియంత్రణలో పోలీసు అధికారుల పాత్ర కీలకమని హోమ్ మంత్రి అనిత అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌లతో విశాఖపట్నం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కడప ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోమ్ మంత్రి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో పోలీస్ అధికారులదే కీలక పాత్ర అన్నారు. మహిళల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాలను అరికట్టేందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి నిర్మూలనే లక్ష్యంగా రూపొందించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుకు గట్టి చర్యలు తీసుకోవాలని చెప్పారు. గంజాయి కట్టడికి నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, గిరిజన సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, ఎక్సయిజ్ శాఖల తో సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్‌పి జి.వెంకట రాముడు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి ఎన్.సుధాకర్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ యు.వెంకట కుమార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న అండర్-19 క్రికెట్ మ్యాచ్‌లు

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ అండర్ -19 గ్రూప్ - బి అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో శ్రీకాకుళం జట్టుపై 59 పరుగుల తేడాతో కడప జట్టు విజయం సాధించింది. వెస్ట్ గోదావరి జట్టుపై 69 పరుగుల తేడాతో విశాఖపట్నం జట్టు విజయం సాధించింది. చిత్తూరు, కృష్ణ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది.

కెఎస్ ఆర్ఎమ్ క్రికెట్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో కడప జట్టు 59 పరుగుల తేడాతో శ్రీకాకుళం జట్టుపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో శ్రీకాకుళం జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 204 పరుగులు చేసింది. 9 వికెట్లు నష్టానికి 452 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కడప జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 117.2 ఓవర్లలో 455 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని గురు చరణ్ 147, రోహిత్ 82 పరుగులు చేశారు. శ్రీకాకుళం జట్టులోని జున్నారావు 4, పూర్ణ 2, సుశాంత్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు 65.3 ఓవర్లలో 192 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని అభయ్ 67, సాయి సుజన్ 33 పరుగులు చేశారు. కడప జట్టులోని నాగా కుల్లాయప్ప 5, ధీరజ్ కుమార్ రెడ్డి 2, ఆర్దిత్ ఆర్దిత్ రెడ్డి 2 వికెట్లు తీసుకున్నారు.


ఆరు వికెట్లు తీసిన నాగా కుల్లాయప్ప

డ్రాగా ముగిసిన చిత్తూరు, కృష్ణ జట్ల మ్యాచ్

వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో చిత్తూరు, కృష్ణ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్‌లో కృష్ణ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 396 పరుగులు చేసింది. 6 వికెట్ల నష్టానికి 331 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 117.3 ఓవర్లలో 391 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని గౌతమ్ కృష్ణ 132 పరుగులు (సెంచరీ)చేశాడు. కృష్ణ జట్టులోని రాజేష్ 5 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన కృష్ణ జట్టు రెండవ ఇన్నింగ్స్ లో ఆట ముగిసే సమయానికి 53.0 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. ఆ జట్టులోని శ్రీ నిచ్చెయ్ 52, కాజా మొహిద్దీన్ 47 పరుగులు చేశారు. చిత్తూరు జట్టులోని సాయి చరణ్ 2, డి. బాలాజీ 2 వికెట్లు తీసుకున్నారు.

చైర్మన్‌కు జ్ఞాపికను అందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

మేధా విద్యా సంస్థల చైర్మన్ నరసింహులుకు సన్మానం

ప్రజాశక్తి - మైదుకూరు

జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు నిర్వహించిన రక్తదాన వారోత్సవాల్లో విద్యార్థులను ప్రోత్సహించిన మైదుకూరు మేధా డిగ్రీ కళాశాల చైర్మన్ చెన్నంశెట్టి నరసింహులును నెహ్రూ యువ కేంద్రం, స్థానిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సన్మానించారు. మైదుకూరులో రక్తదానం కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేందుకు విద్యార్థులను ప్రోత్సహించారని తెలిపారు. కార్యక్రమంలో అమ్మ సేవాసమతి అధ్యక్షులు శివశంకర్, నాగేశ్వర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, ప్రసన్నకుమార్, రామాంజనేయులురెడ్డి పాల్గొన్నారు.

మఠం హుండీ ఆదాయం రూ.22.21 లక్షలు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఆలయ ప్రాంగణంలో హుండీల ద్వారా భక్తులు సమర్పించుకున్న కానుకలను లెక్కించగా రూ.22.21 లక్షలు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం మేనేజర్ ఈశ్వరచారి తెలిపారు. కార్యక్రమం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీవెంకటాద్రి స్వామి, తిరుపతి ఇన్‌స్పెక్టర్ ఫణీంద్ర సమక్షంలో నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది చెన్నూరుకు చెందిన శ్రీనివాస గోవిందా సేవాసమితి చైర్మన్ అధ్యక్షులు బాలనాగిరెడ్డి వారి సభ్యులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో భారత్ అప్పులమయం

ప్రజాశక్తి - వేంపల్లె

మోడీ పాలనలో భారతదేశం అప్పులమయమైందని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి గత 10ఏళ్లుగా అన్యాయం చేయడమే కాకుండా.. ఈ సారి బడ్జెట్‌లో కూడా న్యాయం చేయలేదన్నారు. రాజధాని అమరావతికి గ్రాంట్ కాకుండా అప్పు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేకహోదా ప్రస్తావనే లేదన్నారు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఊసే లేదని చెప్పారు. దుగరాజపట్నం ఓడ రేవు అంశమే లేదని తెలిపారు. విశాఖ మెట్రో రైలు, విజయవాడ మెట్రో రైలు, విశాఖ రైల్వేజోన్ ప్రస్తావన లేదన్నారు. సెంట్రల్ గిరిజన యూనివర్సిటీలకు ఐఐటి, ఐఐఎం, ఎన్ఐటి, ఐఎఎస్ ఇఆర్, ట్రిపుల్‌ఐటి, ఎఐఐఎంఎస్‌లకు నిధులు కేటాయింపులు లేవన్నారు. మహిళలు, యువత, రైతులకు మోడీ ప్రభుత్వం అన్యాయం చేసిందని విమర్శించారు. మోడీ పాలన చీకటి పాలన, తిరోగమన పాలన అని తులసిరెడ్డి పేర్కొన్నారు.

అనాథ వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - వేంపల్లె

రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో వేంపల్లె విఆర్ఓ రాఘవేంద్రరెడ్డి అన్నదానం చేశారు. మంగళవారం మండలంలోని తూపల్లె గ్రామానికి చెందిన వేంపల్లె విఆర్ఓ రాఘవేంద్ర రెడ్డి తన జేజి ఆది లక్ష్మమ్మ రెండవ వర్ధంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విఆర్ఓ కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

తిథి భోజనం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దాతలు తిథి భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంఇఒ ఓబులేసు పేర్కొన్నారు. గురజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరానగర్ ప్రైమరీ, గురజాల ప్రైమరీ పాఠశాలలో మంగళవారం రిటైర్డ్ ఉపాధ్యాయుడు పప్పుగారి రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనాన్ని ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 శారద, ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయుడు విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి పాటుపడాలి

ఖాజీపేట : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, అప్పుడే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. దుంపలగట్టు దళితవాడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా అతిథి భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు.

కుష్టు వ్యాధిపై అవగాహన అవసరం

ఖాజీపేట : ప్రతి ఒక్కరూ కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిబాబు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ముబీన్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ప్రతి ఒక్కరూ మంచి నీటిని కాచి చల్లార్చి తాగాలని సూచించారు. ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం, సూపర్‌వైజర్ కృష్ణప్రియ, సిబ్బంది స్వర్ణలత, పద్మజ, మౌలిక, వరలక్ష్మి, కౌసల్య, విజయకుమారి పాల్గొన్నారు.

రాయితీతో మినీ గోకులాలు

ముద్దనూరు : పాడి రైతులు, పశు పెంపకం దారుల సంక్షేమం కోసం ప్రభుత్వం మినీ గోకులాల నిర్మాణానికి రాయితీ ఇస్తున్నట్లు మంగళవారం మండల పశు వైద్యాధికారి వాసా శ్రీనివాస తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, వలస, డి నోటిఫైడ్ తెగలు, దారిద్య్రరేఖకు దిగువ ఉన్నవారికి, మహిళా యజమాని, అంగవైకల్య యజమాని కుటుంబాలకు, భూ సంస్కరణ, అటవీ హక్కుల చట్టం లబ్ధిదారులు, చిన్న, సన్నకారు రైతులు ఈ పథకానికి అర్హులు అన్నారు. ఉపాధి ద్వారా పాడి రైతులకు గోకులాల నిర్మాణానికి రాయితీ కల్పించిందన్నారు. పశువుల కోసం మినీ గోకులాలు (షెడ్లు) నిర్మించుకునేందుకు ప్రభుత్వం 90 శాతం రాయితీ కల్పించిందన్నారు. గొర్రెలు, మేకలు, కోళ్ల ఫారం షెడ్లకు 70 శాతం రాయితీ ఇస్తుందన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ జాబ్ కార్డు, బ్యాంకు పుస్తకం, ఆధార్ కార్డు, స్థలం హక్కు పత్రంతో దరఖాస్తు చేసుకోవాలని వాసా శ్రీనివాస కోరారు.

తక్కువ పెట్టుబడి పంటలను ఎన్నుకోవాలి

పత్తి రైతులకు సూచనలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - వేంపల్లె

తక్కువ పెట్టుబడి.. ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి నాగేశ్వరరావు సూచించారు. ఆయా సీజన్‌లో సాగు చేసే పంటలపై రైతులకు వ్యవసాయ శాఖ సిబ్బంది అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని తాళ్ళపల్లె రైతు సేవా కేంద్రం పరిధిలో రైతులు సాగు చేసిన పత్తి పంట పొలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. పంటల సాగు సమయంలో వ్యవసాయ అధికారులను సంప్రదించి వారి సూచనలను పాటించాలన్నారు. తక్కువ పెట్టుబడితో వ్యవసాయం చేస్తే ప్రకృతిని కాపాడడమే కాకుండా ఆరోగ్యకరమైన పంటలను పండించవచ్చు అన్నారు. అనంతరం పంట పొలంలోనే నీమస్త్రం తయారీ పద్ధతిని పరిశీలించారు. కార్యక్రమంలో డిడిఎ రమణారెడ్డి, ఎఒ రాజేంద్ర ప్రసాద్, ఎఫ్టిసి ఎఒ నాగభూషణరెడ్డి, జడ్‌బిఎన్ఎఫ్, ఆర్ఎస్‌కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పత్తి పంటలో తెగుళ్ల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పత్తి పంటకు వచ్చే తెగుళ్ల నివారణపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురం లో నడిపి అంకాల్ రెడ్డి అనే రైతు పత్తి పంటను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. పత్తి పంటలోని పచ్చదోమ నివారణపై ఆ గ్రామ రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జి.నాగలక్ష్మి మాట్లాడుతూ పత్తి పంట వేసి 40 రోజుల అయిందనీ, పత్తి పంటలో పచ్చ దోమను గమనించామన్నారు. ఎకరాకు 25 పసుపు పల్లాలను ఏర్పాటు చేశామన్నారు. పచ్చదోమ, తెల్లదోమ నివారణకు రెండు లీటర్ల వేపనూనె, 2 లీటర్ల కానుగ నూనె, 30 గుడ్లు, 500 లీటర్ల నీటితో కషాయాన్ని తయారుచేసి పిచికారీ చేయించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెద్ద రంగాపురం ఆర్ఎస్కే ఎంపీఈఓ ఎం.హరిత, బ్రాహ్మణపల్లి ఆర్ఎస్కే స్వాతి, పులివెందుల ఆర్ఎస్కే రమాదేవి, పెద్ద రంగాపురం రైతులు పాల్గొన్నారు.

సెక్రటేరియట్‌లో పనిచేయడం గొప్పగా భావిస్తున్నా..

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా తన విధి నిర్వహణలో కొంతకాలం సెక్రటేరియట్‌లో పని చేయాలని అనుకుంటారు. అయితే ఈ అవకాశం అందరికీ రాదు. తనకు రావడం గొప్పగా భావిస్తున్నాను. చెప్పలేని సంతోషంగా కూడా ఉంది. 38 ఏళ్ల 5 నెలల, 20 రోజుల ఉద్యోగ కాలంలో దాదాపు 30 ఏళ్లు సెక్రటేరియట్‌లో అకింతా భావంతో పని చేశానని ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీర్ గాదిరాజు వెంకట తిరుమలరాజు తెలిపారు. మంగళవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ తమది పశ్చిమ గోదావరి జిల్లా భీవరం తాలూకా గొల్లలకోడేరూ గ్రామం. తల్లిదండ్రులు గాదిరాజు సత్యనారాయణ, సూర్యకాంతమ్మ. 1962 సంవత్సరం జన్మించానని పేర్కొన్నారు. విద్యాభ్యాసం ఒకటి నుంచి 10 వరకు గొల్లలకోడేరూ గ్రామమంలోని ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ భీవరంలో, బిఇ ఉస్మానియా యూనివర్శిటీ హైదరాబాదులో పూర్తి చేశానని చెప్పారు. ఎంటెక్ జెఎన్‌టియూ యూనివర్శిటీ కాకినాడలో పూర్తి చేశానని తెలిపారు. 1986లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగానికి ఎంపికై దవళేశ్వరం బ్యారేజ్ ఇరిగేషన్ ఎఇఇగా విధులు నిర్వహించానన్నారు. బదిలీపై వైఆర్‌పిసి సర్కిల్ కార్యాలయంలో ఎఇఇగా ఇరిగేషన్‌లో పని చేశానని పేర్కొన్నారు. అక్కడి నుంచి బదిలీపై సిఇఆర్‌పి ప్రాజెక్ట్ ఎఇఇగా దవళేశ్వరంలో పని చేశానని చెప్పారు. 2005లో ఉదోన్నతి పొంది పోలవరం ప్రాజెక్టు కుడికాలువ కోవ్వూరు సబ్‌డివిజన్‌లో ఏడాది పాటు పని చేశానని తెలిపారు. డైవర్షన్ పై హైదరాబాద్ సెక్రటేరిట్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్‌గా 2014 వరకు పని చేశానన్నారు. అదే ఏడాది ఉద్యోగోన్నతి పొంది పోలవరం డిపిఎం సర్కిల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్‌గా 2017 వరకు విధులు నిర్వహించానని పేర్కొన్నారు.

ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్ సిఇ వెంకట తిరుమలరాజు

తర్వాత ఎస్ఇగా విజయవాడ సెక్రటేరియట్‌కు వెళ్లానని చెప్పారు. ఇక్కడా జూనియర్ చీఫ్ టెక్నికల్ ఎగ్జామినర్‌గా విధులు నిర్వహిస్తున్నాని తెలిపారు. దీంతో పాటు కడపలో ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీర్‌గా 2024, ఏప్రిల్ నుంచి పూర్తి అదనపు బాధ్యతలలో పని చేస్తున్నానన్నారు. ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నానని పేర్కొన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో సైక్లోన్ ఎమర్జెన్సీ రీకన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టు సమయంలో ఎంతో కష్టపడి పని చేశామని చెప్పారు. 1993-2017 సెక్రటేరియట్‌లో ఎంతో గొప్ప అనుభవం ఉన్న ఇఎన్‌సిలు సీతాపతిరావు, రోషయ్య, ప్రభుత్వ సలహాదారుల వద్ద వివిధ హోదాల్లో డైవర్షన్ మీద పని చేయడం మరపురాని విషయమన్నారు. ప్రభుత్వం నుంచి అనేక ప్రశంశా పత్రాలు అందుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

గైర్హాజరైన వారికి నోటీసులు

ప్రజాశక్తి - ముద్దనూరు

గ్రామాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి 3నెలలకు ఒక సారి నిర్వహించే మండల సర్వ సభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని ఎంపిడిఒ చంద్ర మౌళీశ్వర్ తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిష్కత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఒ ఆధ్వర్యంలో ఉప మండలాధ్యక్షులు పాలగిరి రేణుక అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయా శాఖల మండల అధికారులు వారి శాఖల్లో అమలు చేసే పథకాలు, అభివృద్ధి పురోగతి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సమావేశానికి హాజరు కాని అధికారులకు ఉప మండలాధ్యక్షులు ద్వారా షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. మూడు నెలలకు ఒక సారి మండల సమావేశం నిర్వహిస్తామన్నారు. వరుసగా 3 సమావేశాలకు హాజరు కాని ఎంపిపి, సర్పంచులు, ఎంపిటిసిల సభ్యత్వ నమోదు రద్దు చేసేందుకు జిల్లా పరిష్కత్ సిఇఓకు నివేదిస్తామన్నారు. సర్పంచులు సరళ, రామచంద్రారెడ్డి, పల్లా గంగయ్య, ఎంపిటిసిలు కాంతమ్మ, ఇంద్రాణి, వెంకట సుబ్బయ్య, పుష్పలత పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ రామాంజులు అన్నారు. మంగళవారం సీఐ విలేకరులతో మాట్లాడుతూ.. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రోడ్లపై వాహనాలను ఇష్టానుసారం అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు. తీసుకుంటామని హెచ్చరించారు. షాపులు వద్ద గజిబిజిగా రోడ్డుకు అడ్డంగా పార్కింగ్ చేస్తే షాపుల యజమానులకు కూడా నోటీసులు ఇచ్చి, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ షాపుల వారు వ్యాపారం చేసుకోవాలన్నారు. ట్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ డ్రైవింగ్, స్నేక్ డ్రైవింగ్ చేసే ఆకతాయిలపై ప్రత్యేకంగా కేసులు నమోదు చేస్తామన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంటే రోగాలు దూరం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని పలు వార్డులను మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలం కావడంతో రోగాలు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. మురుగు, రోడ్లపై నీరు ఉన్నచోట అధికారులను పిలిపించి వాటిని వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు.

గడ్డి వామికి నిప్పు

వేంపల్లె : స్థానిక రాజాతోట వీధిలో ఉన్న గడ్డివామికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో వామి దగ్ధమైంది. స్థానికంగా ఉంటున్న శ్రీనువాసులు గడ్డిని అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గడ్డి వామి వేసుకున్నాడు. మంగళ వారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. మంటలు వస్తున్న విషయాన్ని ఆ ప్రాంత వాసులు గుర్తించి ఫైర్ సిబ్బందికి సమాచారమివ్వడంతో వారు హుటాహుటిన ఫైర్ అఫీసర్ కెవి సుబ్బయ్య ఆధ్వర్యంలో సంఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. రూ.75 వేలు నష్టం జరిగినట్లు బాధితుడు శ్రీనువాసులు తెలిపాడు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదు

ప్రజావక్తి - చక్రాయపేట

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదు.. తాగి వాహనం నడపరాదు అనే నినాదంలో భాగంగా ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఆర్కే వ్యాలీ సిఐ గోవింద్‌రెడ్డి, ఎస్ఐ వినోద్ కుమార్, మంగళవారం నాగులగట్టుపల్లె వైన్‌షాప్ పరిసర ప్రాంతాల్లో తనిఖీ చేశారు. బహిరంగంగా మద్యం సేవించినా, తాగి వాహనం నడిపినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

ప్రభుత్వ భవనాల్లో మోకాలి లోతు గుంతలు

- సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రభుత్వ కార్యాలయ భవనాల్లో మోకాలి లోతు గుంతలున్నాయని సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఉన్న మహిళా సమైక్య భవనం (వెలుగు), స్త్రీశక్తి భవనం ఉన్నాయన్నారు. ఇక్కడ పని చేసే అధికారులు, మహిళలు నిత్యం గాయాల పాలవుతున్నారని తెలిపారు. ఇందుకు కారణం కార్యాలయాల్లో ఫ్లోరింగ్ తగ్గడంతో రాళ్లు పైకి లేచి నిటారుగా ఉండడమేనని పేర్కొన్నారు. గతంలో పలుమార్లు ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, సంబంధిత ఉన్నతాధికారులు ఆయా కార్యాలయాలను సందర్శించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎ.వినయ్‌కుమార్, మున్నా పాల్గొన్నారు.

కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

మహిళా మార్ట్‌పై విచారణ జరిపిస్తాం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఉన్న మహిళ మార్ట్ అవకతవకలపై విచారణ జరిపిస్తామని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఆయన మహిళా మార్ట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా మార్ట్‌లో లక్షల రూపాయలు మోసం జరిగిందన్నారు. మార్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు ఆడిట్ ఎందుకు జరగలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. ఇలాంటి వాటిపై ఆడిట్ కచ్చితంగా ఉండాలని సూచించారు. వీటిపై విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. తక్షణమే మహిళా మార్ట్ పేరును చంద్రన్న మహిళ మార్టుగా పేరు మార్చాలని ఆయన సూచించారు. మహిళామార్టులో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫొటోలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌తో పట్టణ నీటి సరఫరా గురించి చర్చించారు. ప్రస్తుతం పట్టణంలో సరిగా నీటి సరఫరా లేదని, పారిశుధ్యలోపం ఉందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. సెంట్రల్ బోలే వార్డులో వర్షపు నీరు నిలువ గురించి కమిషనర్‌తో చర్చించారు. మున్సిపాలిటీలో ఉన్న విద్యుత్ బకాయిల గురించి చర్చించారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కమిషనర్ రమణారెడ్డికి సూచించారు. నిజమైన లబ్ధిదారులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మైసూరా రెడ్డి పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల్లో ప్రమాణాలు పాటించాలి

- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఉపాధి హామీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ పర్యవేక్షణ చేస్తూ ఉపాధి పనులను పరిశీలించాల్సిన అధికారులు పట్టణాల్లో నివాసం ఉంటూ గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని, వీటిని సహించేది లేదన్నారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి ఉపాధి హామీ పనులను పరిశీలించి ఏ మేరకు పనులు జరుగుతున్నాయో నివేదికలు తయారు చేయాలన్నారు. ఆయా ప్రాంతాల అభివృద్ధికి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. మండలంలో 2023-24లో ఉపాధి హామీ పనులకు సంబంధించి 1393 పనులకు గాను రూ.9,29,48,091 ఖర్చు చేసినట్లు తెలిపారు. కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లె పంచాయతీ పరిధిలో తాము మొక్కలను నాటుతున్నా లేకుండా పోతున్నాయని అన్నారు. వీటి గురించి అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, అడిషనల్ పీడీ నాగరత్నమ్మ, ఎపిడి జుబేదా, ఎంపీడీవో కులాయమ్మ, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన టిడిపి నాయకులు

చక్రాయపేట : మండలంలోని సురభి పంచాయతీ పాత నాగలగుటపల్లె ప్రాథమిక పాఠశాల భవనాన్ని టిడిపి నాయకులు మంగళవారం సందర్శించారు. భవనం శిథిలావస్థకు చేరుకున్న విషయాన్ని సురభి గ్రామ ఉపసర్పంచ్ దాసరి ఆంజనేయులు మండల తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి తాళ్లపల్లి మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆ మేరకు ఆయన పెచ్చులు ఊడిన పాఠశాల భవనాన్ని పరిశీలించి అక్కడే పనిచేస్తున్న ఉపాధ్యాయుడు వెంకటేష్‌ను అడిగి తెలుసుకున్నారు. పెచ్చులూడుతున్నందున విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారని నాయకులకు వివరించారు. వెంటనే నూతన భవన నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని ఉపసర్పంచ్ పేర్కొన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు జరిగేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు.

నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ విచారించాలి

వేంపల్లె : వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలో జరిగిన నాడు-నేడు పనులకు చెందిన నిధుల దుర్విని యోగంపై కలెక్టర్ విచారణ చేపట్టా లని టిడిపి మండల కన్వీ నర్ రామమునిరెడ్డి కోరా రు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠ శాలలో అదనపు గదుల నిర్మాణం పనులు ఆగిపో వడంతో ఆ పనులను మంగళవారం రామ మునిరెడ్డి, టిడిపి నాయ కులు మహమ్మద్ ఇనా యతుల్లా, డక్కా రమేష్ పరిశీలించారు. ఆయా పాఠశాలల హెచ్ ఎంలతో నిధుల ఖర్చుపై అడిగి తెలుసుకున్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన 3వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్ట్, కడప

O.S.No. 1186/2022

Canara Bank (erstwhile Sydicate Bank), represented by its Branch Manager, SME Branch, Kadapa City, Kadapa District. ...వాది

Vs

1. Iqbal Qureshi, S/o Sha Ali Quaresh, Muslim, aged about 59 years, Chicken Business at D.No.1-303, beside Nagarjuna School, Maruthi Nagar, Kadapa, Residing at D.No.14/562-1, Gopala Swamy Street, Kadapa City.
2. Billa Hari, S/o B.Penchalaiah, Hindu, aged about 40 years, Business, Residing at D.No. 41/464, Sankarapuram, Kadapa City and District. ...ప్రతివాదులు

ప్రతివాదులకు దావా సమన్లు

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా, పైనెంబరు కేసు మీ హాజరు కొరకు 14.08.2024వ తేదీన ఉదయం 10.30ని.లకి పై తెలిపిన కోర్ట్ నందు వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

//By Order of the Court//

కె.వెంకటసుబ్బయ్య

వాది తరపు న్యాయవాది,
కడప.

KSRM COLLEGE OF ENGINEERING
(UGC - Autonomous)
Kadapa, Andhra Pradesh, India- 516 005
Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu.

KSNR lives on...

NOTIFICATION FOR ADMISSION INTO I B.TECH. UNDER CATEGORY-B NON NRI FOR ACADEMIC YEAR 2024-2025

ADMISSION NOTIFICATION FOR CATEGORY - B NON-NRI SEATS 2024-25

Applications are invited from eligible Non-NRI candidates for admission into 1st year B.Tech under Category - B NON-NRI seats for the acadamic year 2024-25 as detailed below

B.TECH COURSES	CIVIL	EEE	MECH	ECE	CSE	AI & ML	CSE (DS)	CSE (AI&ML)
Sanctioned Intake	120	60	120	180	240	60	60	60
15% Category-B Non-NRI Seats + Vacant NRI Seats	36	18	36	54	72	18	18	18

Application can be downloaded from the website www.ksrmce.ac.in or obtained from college office. Filled-in applications together with copies of relevant certificates shall be submitted in the college office in-person on or before 05.08.2024. Admissions will be made as per the guidelines of APSCHE.

EAPCET Code: KSRM

CONTACT PHONE NUMBERS

9440352335, 9493339222, 9440169375, 9849777831, 9398151350, 8919936410

ksrmceofficial | www.ksrmce.ac.in | 8143731980, 8575697569

పాస్‌పోర్ట్ పోయినది

కడప జిల్లా వేంపల్లె మండలం, వేంపల్లె గ్రామంలోని జెండామాను వీధి, 12/137లో నివాసం ఉంటున్న షేక్. అబ్రార్ హుసేన్, S/o షేక్. మొద్దీన్ బాషాకు చెందిన **(V9873081)** చెందిన పాసు పోర్ట్ పోయింది. నా పాసు పోర్టు తీసుకొని ఇంటి నుండి వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో జిరాక్స్‌కు వెళ్లుతుండగా కింద పడి పోయింది. ఎవరికైనా దొరికినచో ఈ అడ్రస్‌కు ఇవ్వాలి. **9346102935** నెంబర్‌కు ఫోన్ చేయాలి.

An ISO 9001:2015 CERTIFIED INSTITUTION

GOUTHAMI INSTITUTE OF TECHNOLOGY & MANAGEMENT FOR WOMEN

GITAM PEDDASETTIPALLI (V) PDTR SINCE 2009

(Approved by A.I.C.T.E. New Delhi, AP & Affiliated to JNTUA)

Sainagar, Peddasettypalli (V.) PRODDATUR, Kadapa Dist. A.P.

gitamwpdtr@gmail.com Cell : 98483 49885, 9849570557, 9642076632

SPOT ADMISSIONS FOR CATERGORY-B SEATS -2024-25

Applications are invited online for admissions into 1st year B.Tech under CATEGORY-B for the academic year 2024-25 as detailed below. Candidates Seeking admissions may apply directly into the portal http://cets.apsche.ap.gov.in under CAT-B ADMISSIONS-2024 Web link from 26-07-2024 to 30-7-2024 Candidates can also apply directly to the institution in person.

Course	B.Tech(EEE)	B.Tech(ECE)	B.Tech(CSE)	B.Tech(CSE(AI&ML))
INTAKE	30	60	120	60
CATEGORY-B Seats	9	18	36	18

Applications Registration Fee & Admissions will be made as per the guidlines of APSCHE.

- PRINCIPAL

మహారాజశ్రీ గౌరవనీయులైన 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి-CUM-మొబైల్ కోర్ట్, కడప

O.S.No. 668/2019

Canara Bank (erstwhile Sydicate Bank), Rep by its Branch Manager,7Roads, Main Branch, Kadapa. ...వాది

Vs

1. M/s Padmavathi Textiles, Rep.by its Proprietor namely Avvaru Vinod Kumar, having its Unit Address at D.No.1/211-8, Chinnachowk, Sri Lakshmi Nagar, Kadapa City and District.
2. Avvaru Vinod Kumar, S/o A.Venkata Subbaiah, aged about 62 years, Hindu, Business, residing at D.No.1/211, Chinnachowk, Sri Lakshmi Nagar, Kadapa City and District. ...ప్రతివాదులు

ప్రతివాదులకు దావా సమన్లు

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా, పైనెంబరు కేసు మీ హాజరు కొరకు 09.09.2024వ తేదీన ఉదయం 10.30ని.లకి పై తెలిపిన కోర్ట్ నందు వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

//By Order of the Court//

కె.వెంకటసుబ్బయ్య

వాది తరపు న్యాయవాది,
కడప.

IN THE COURT OF THE HON'BLE Addl SENIOR CIVIL JUDGE : KADAPA

O.S.No. 16/2023

Shaik Noorjahan Alias Syed Pula Noorjahan, W/o Late Shaik Mohiddin Basha Alias Syed Pula Mohiddin Basha, aged about 41 years, Muslim, residing at Door No.25/201, Santha Kumari Street, Vasanthapeta, Rameswaram Road, Proddatur Town, YSR Kadapa Dist. **...Plaintiff**

Vs

Syed Pula Shameera, W/o Late Syed Pula Mahaboob Basha, aged about 40 years, Muslim, residing at D.No.25/424, Santhakumari Street, Vasanthapeta, Rameswaram Road, Proddatur Town, YSR Kadapa Dist. **...Defendant No.1**

దావా సమను

పై దావాలోని వాది పై దావా షెడ్యూల్ ఆస్తిని regular register sale dead చేయించమని నీ పైన మరియు ప్రతివాదులు నెం.2టు5 పైన పై తెలిపిన కోర్టు నందు దావా దాఖలు చేసివున్నది. సదరు దావాలో ప్రతివాది నెం.1 అయిన నీ హాజరు నిమిత్తమై 07.08.2024వ తేదికి వాయిదా వున్నది. కావున ఆ దినము మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షములో పై తెలిపిన దావా ను పై తెల్పిన కోర్టు వారు మీ పరోక్షమునందు తీర్మానించెదరు.

వాయిదా తేది:07.08.2024, కడప.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

V.ESWARA REDDY
B.Com.,B.L.,
Advocate,
Kadapa.

IN THE COURT OF THE HON'BLE Addl SENIOR CIVIL JUDGE : KADAPA

I.A.No. 78/2023

O.S.No. 16/2023

Shaik Noorjahan Alias Syed Pula Noorjahan, W/o Late Shaik Mohiddin Basha Alias Syed Pula Mohiddin Basha, aged about 41 years, Muslim, residing at Door No.25/201, Santha Kumari Street, Vasanthapeta, Rameswaram Road, Proddatur Town, YSR Kadapa Dist. **...Petitioner**

Vs

Syed Pula Shameera, W/o Late Syed Pula Mahaboob Basha, aged about 40 years, Muslim, residing at D.No.25/424, Santhakumari Street, Vasanthapeta, Rameswaram Road, Proddatur Town, YSR Kadapa Dist. **...Respondent No.1**

NOTICE

పై I.A.లోని Petitioner పై Petitionen I.A. Schedule ఆస్తిని నీవుగాని మరియు Respondent No. 2 to 5 గాని ఇతరులకు పై తెలిపిన వాజ్యము అయిపోవు వరకు అమ్మకూడదని నీ పైన మరియు Respondent No.2 to 5 పైన U/O 39 rule 1 of CPC ప్రకారము Petition పై తెలిపిన కోర్టు నందు Petition దాఖలు చేసివున్నారు. సదరు I.A.లో Respondent No.1 అయిన నీ హాజరు నిమిత్తమై 07.08.2024వ తేదికి వాయిదా వున్నది. కావున ఆ దినము మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట పై తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షములో పై తెలిపిన I.A. పై తెలిపిన కోర్టు వారు మీ పరోక్షమునందు తీర్మానించెదరు.

వాయిదా తేది:07.08.2024, కడప.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

V.ESWARA REDDY
B.Com.,B.L.,
Advocate,
Kadapa.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE : KADAPA

G.W.O.P.No. 33/2024

(In the matter of application Under Sec.7,10,15, 17 and r/w 29 of Guardian and wards Act., 1890 for appointment of the petitioner as a guardian with respect of the person and property of minors 1. Nidimoru Bhavan, Aged about 10 years)

1. Nidimoru Bhavan,
2. Badabagni @ Nidimoru Padmavathi.

...Petitioners No.1 and 2

Vs

-NIL- **...Respondent**

NOTICE

The above petitioners are filed the above petition to declare as guardian to the person and property of the share of said her minor son. If any body has objection they may appear on 14-08-2024 by 10.30 a.m. before the above Hon'ble Court and raise objections, otherwise orders will be passed according to law.

SCHEDULE

Kadapa District, Kadapa Rural sub-division, kadapa Municipal Corporation area, Guduru Village fields, vacant site details:-

Circar Punji D.No.441/2 out of Ac.0.64 cents, out of Ac.0.02 1/2 cents having plot No.18, having vacant site boundaries: East: Plot No.16 Vacant site. West: Plot No.20 Vacant site. North: D.No.441/1 land of others. South : 36 Links width Road.

In that East-West: 25 Links, North-South: 100 Links having measurements and having Ac.2 1/2 cents vacant site and in that vacant site having a road from Southren side road for ingress and egress and all easement rights.

//By Order of the Court//

M.GANGA SEKHAR, B.A.,L.L.B.,
M.B.PRABHAKAR, B.Com.,L.L.B.,
Advocates,
Kadapa. Cell.No.96402 28990.